**వాళ్ళు దొంగలు, వీళ్ళు గజదొంగలు! దొంగలందరూ కలిసి తన నగలే దోచేస్తుంటే, మురళీ కృష్ణుడు మందహాసం చేసినా, న్యాయం నవ్వి ఊరుకుంటుందా? ఊరు ఊరుకుంటుందా?**

# మురళీకృష్ణుడి మందహాసం

ఏడిద గోపాలరావు




ఆ రోజు కృష్ణాష్టమి. ఆ రాత్రి. కృష్ణాలయంలో నృత్యప్రదర్శన వుందని గ్రామమంతా చాటింపు వేయించారు. గ్రామస్థుల్లో కాస్త వున్నవారు. నాలుగు రకాల వంటకాలను తిని, ఘనంగా పండుగ చేసుకున్నారు. లేనివారు వున్నది తిని, కృష్ణుడికి యింత నైవేద్యం పెట్టి ఓ దణ్ణం పెట్టుకున్నారు. ఊళ్ళో పెద్ద తలకాయలుగా చలామణీ అవుతోన్న పెదకాపు, చౌదరి, పంతులు కృష్ణాలయంలో ప్రత్యేక అర్చనలు చేయించి, రకరకాల పిండివంటలు నైవేద్యం పెట్టి- ఎక్కువ పుణ్యంకోసం



టిన్సన్ కాన్వెంట్ బాలిక చిరంజీవి ఉప్పలపాటి విద్యార్థుల జూనియర్స్‌కు జరిగిన నృత్యపోటీలలో ప్రత్యేక బహుమతిని పొందింది.

పోటీపడ్డారు. లేని వారు పటికబెల్లాన్నీ, వున్నవారు పిండివంటలూ, పాయసాలు నైవేద్యంగా పెటినప్పుడుకూడా గర్భ గుళ్ళో మురళీగానం చేస్తోన్న కృష్ణుడి చూపుల్లో మందహాసం ఒక్కలాగే వుంది.

రాత్రి తొమ్మిది గంటలయేసరికి. ఆలయ ప్రాంగణమంతా గ్రామస్థులతో కిటకిటలాడిపోయింది. పెదకాపు. పంతులు చౌదరిగార్లను మండపంలో ఒక ప్రక్కగా తివాచీపై కూర్చోపెట్టాడు పూజారి.

జనంలో కలకలం సద్దుమణిగింది. వాద్యగాళ్ళు. పాటకత్తె సిద్ధంగా వున్నారేమో. కనకం నృత్యం ప్రారంభించి ఎంతో లయబద్ధంగా, శాస్త్రపరంగా చేసింది. "మధురా నగరిలో" అందర్నీ ఆకట్టుకుంది. రెండు గంటలు జరిగిన నృత్య ప్రదర్శన అందరికీ సంతృప్తి కలిగించింది.

నృత్య బృందానికి చౌదరి వంద రూపాయలు చదివిస్తే. పోటీబడి పెదకాపు. పంతులు. పూజారికూడా తలొక వంద చదివించారు.

కనకం కట్టూ బొట్టూ, నడక, కనుముక్కుతీరు అందర్నీ ఆకర్షించింది. ఘోరిగాడి కోయ..... ధ్వజ స్తంభం వెనుకగా నుంచుని కనకానికి కన్నుగీటుతున్నాడు. కనకం వాడివైపు చూసింది. చిరుకోపంతో సాసుకూడంగా నవ్వింది. రామిగాడి పట్నంలో కనకం ఎడ్రసు. తెలుసు. పర్నాడు తన పట్నం ప్రయాణం. కనకం పొందు తలచుకుంటూ ఈల వేసుకుంటూ హుషారుగా వెళ్ళిపోయాడు.

ఆ రాత్రి పూజారి ఇంట్లో చౌదరికి పడక ఏర్పాటు చేసాడు ఏర్పాట్లన్ని గుంభనగా జరిగాయి. పూజారి రెండవభార్య తొలి కాన్పుకు పుట్టింటికి వెళ్ళడం, మొదటి భార్య ..తుడు అత్తారింట వుండడం పూజారికీ, చౌదరికీ కూడా బాగా కలిసొచ్చింది.

తెల్లవారింది. చౌదరి పాలేరు — పూజారి ఇంటికి వచ్చి. చౌదరిగారింట్లో దొంగతనం జరిగిందని చెప్పాడు. "ఆ ఇంట్లో కూడా భోషాణం తెరచి నగలు దోచేశార్రా చౌదరికి చెప్పు" అన్నాడు పూజారి. పూజారి బేజారైపోయాడు కాలు కాలిన పిల్లిలా అటూ, ఇటూ తిరుగుతున్నాడు. కనకంతోపాటు వచ్చిన పాటకత్తె. ఆటగాళ్ళు. అన్ని హావులో ..న్నారు. పూజారి హడావిడి పడిపో తుండడం, కనకం కల్పకాలు సర్దిచెప్పడం ఈ గందరగోళమంతా చెవినిబడటంతో వాళ్ళంతా పూజారి దగ్గర కొచ్చి "ఏమి టేమిటి? దొంగతనం జరిగిందా" అని ఆరాలుతీశారు.






రైల్వే వారోత్సవాల సందర్భంగా ఏప్రిల్‌లో హైదరాబాదులో జరిగిన వొక కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్. శ్రీ కె. సి. అబ్రహాంనుంచి అవార్డ్ అందు కుంటున్న దక్షిణ మధ్య రైల్వే. సికింద్రాబాద్ డివిజన్‌కు చెందిన క్రైమ్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీ బులుసు రాధాకృష్ణమూర్తి.

చౌదరి, పూజారి ఇళ్ళల్లో దొంగలు పడ్డట్టూ నగానట్రా దోచుకుపోయినట్టూ ఊరు గుప్పుమంది. పరామర్శించేందుకు వెళ్ళిన వాళ్ళతో ఇద్దరి ఇళ్ళూ కిటకిట లాడాయి.

పెదకాపు, పంతులూ జాయింటుగా వెళ్ళారు. చౌదరినీ, పూజారినీ ఓదార్చి, పోలీసు రిపోర్టు ఇవ్వమన్నారు.

పెదకాపు హుషారుగా వున్నాడు. జరీ పంచె కట్టాడు- జరీ కండువా, సిల్కు చొక్కా- కిర్రుచెప్పులు- చుట్ట వెలిగించి, చేతికర్ర తీసుకుని. పంతులు ఇంటికి చేరుకున్నాడు. పంతులు అరుగుమీద రెండవ కూతురితో చదరంగం ఆడుతున్నారు. పెదకాపు ముస్తాబు చూసి, "కూతురికి సంబంధం కుదిరిందేమిటి" పెదకాపూ హడావిడిగావున్నావ్" అన్నాడు. "ఆఁఆఁ- అంత విశేషమే వుందిలే.— "ఈ ఉత్తుత్తి చదరంగం ఆట ఎందుకులే" అని పంతులు కూతుర్ని చూశాడు పెదకాపు. పంతులు కూతురు ఇంట్లోకి వెళ్ళడంతో "మన చౌదరి, పూజారిల ఆట కట్టింది" అన్నాడు పెదకాపు-

"ఎలాగా" అని పంతులు సాగతీయడంతో - పెదకాపు చుట్టకొరికి వూసి, "ఇనుమరి" అన్నాడు.






"ఆలయంలో దేవుడ్ని కట్టలా కుర్రది - దాని అమ్మ కల్పకాన్ని మన పూజారి వుంచుకున్నాడు. పూజారి వారానికో సారి పట్నం పరుగెట్టడం ఇందుకే. పోతే - చౌదరి - కనకానికి కన్నెరికం చేసింది నిజమే। - మన పూజారే కలిపాడు వాళ్ళిద్దర్నీ". అన్నాడు పెదకాపు.

"అరెఅరె - ఎలా లాగావ్ పెదకాపూ ఈ వివరం!" అంటూ ఆశ్చర్యపోయాడు. పంతులు.

"ఉండుమరి - అసలు సంగతి చెప్పనీ గుండాగుద్ది" అన్నాడు పెదకాపు.

"ఏమిటది?" - పంతులు ఆశ్చర్యార్థకం —

"ఏణ్ణర్థం క్రితం కృష్ణాలయంలో చోరీ మన పూజారి చేసిందే: చౌదరీ, పూజారీ కుమ్మక్కయ్యారు. నగలన్నీ పట్నానికి తీసుకుపోయారు : రంగస్వామన్న వొక కంసాలితో లాలూచీ అయారు. రెండు వడ్డాణాలూ, రెండు కాసులపేర్లు చేయించారు. ప్రతిఫలంగా బంగారం పద్దన్నాడట రంగస్వామి. అతడికి వాళ్ళిద్దరూ కలిసి ఐదువేల రూపాయ లిచ్చేలా ఒప్పందం. ఐతే మూడువేలే ముట్టచెప్పేరట. ఇంత వరకూ యింకా ఆ రెండువేల బాకీ తీర్చ లేదట. రంగస్వామి చౌదరిమీదా, పూజారి మీదా పిటపిటలాడుతున్నాడట. రంగస్వామికీ వాళ్ళిద్దరికీ చెడినట్టుంది ఇదర్నీ బూతులు తిడుతున్నాడట. చౌదరి ఇంట్లోనూ, పూజారి యింట్లోనూ చోరీ జరిగినందుకు సంతోషిస్తున్నాడంట. "కృష్ణాలయంలోని చోరీ నగలను చెడగొట్టి వడ్డాణాలూ, కాసులపేరు చేసిచ్చాను. ఆళ్ళిద్దరూ నాకు తెలిసినోళ్ళే అని నువ్వే అన్నావనికదా వొప్పుకున్నాను. మరి ఆఖరికి వాళ్ళు నాకే మోసం చేశారు. రెండు వేలు ఎగవేశారు. నువ్వేం చేయలేక పోయావు! శాస్తి బాగా అయింది. దొంగసొమ్ము వుంటుందా?" అన్నాడట రంగస్వామి కల్పకంతో." అని ఆగాడు పెదకాపు.

"ఇదేమిటి పెదకాపూ ఈ సంగతులన్నీ నీకెలా తెలిశాయి ?" అన్నాడు పంతులు ఆశ్చర్యంగా.

"రామిగాడ్ని పంపా డబ్బిచ్చి కనకం దగ్గరకి" అన్నాడు పెదకాపు.

"ఆ పేరిగాడి కొడుకా ?" అన్నాడు పంతులు.

"అవునయ్యా- ఇను ఈ కథకూడా—

"ఆడికి కనకమంటే అంతా ఇంతా మక్కువకాదు. డబ్బు ఆశచూపి కనకం దగ్గరకు పొమ్మన్నా. అసలు చౌదరికీ, పూజారికీ ఆళ్ళతో సంబంధమేమిటో తెలుసుకుని రమ్మన్నా- అంతే - మన

అదృష్టం బావుండి. తీగలాగితే డొంకంతా కదిలింది.

"కనకంతో ఆడు ఇవతలి గదిలో తొంగుంటే - కల్పకంతో. ఆ పక్క గదిలోనే వున్న రంగస్వామి చెబుతున్న మాటలన్నీ." రామిగాడు ఆలకించాడట - అన్నీ నా చెవిని వేశాడు - ఇదీ సంగతి - అన్నాడు పెదకాపు.

ఆనాడు గుళ్ళో నగలు మాయంచేయడమేకాక, సానులతో కూడా కులుకుతున్నందుకు పెదకాపుకు అసూయగా. మహా మంటగా వుంది చౌదరి పైనా. పూజారి మీదా.

ఆ మర్నాడుదయం - పంతులుతో కలిసి; రామిగాడ్ని కూడా వెంటతీసుకుని- కంకరరోడ్డు పోలీసు స్టేషన్‌లో రిపోర్టిచ్చాడు పెదకాపు-

పెదకాపు, పంతులు యిచ్చిన రిపోర్టూ. రామిగాడి సాక్ష్యం ఆధారంగా కృష్ణాలయం చోరీలో చౌదరిని, పూజారినీ, రంగస్వామినీ యిరికించారు పోలీసులు. రంగస్వామి భయపడి నిజం చెప్పటంతో చౌదరి డబ్బు ఖర్చుపెటినా కోర్టులో కేసు నిలవలేదు. నేరస్థులు ముగ్గురికీ ఆరు నెలలు కఠిన జైలుశిక్ష పడింది.

చౌదరి, పూజారి పోలీసు వేనులో వెడుతూంటే గ్రామస్తులంతా విస్తుపోయి చోద్యంగా చూశారు. కృష్ణాలయం గర్భగుడిలోని మురళీ కృష్ణుడి మందహాసం మామూలుగానే వుంది

ఆర్నెల్లు గడవడంతో చౌదరీ. పూజారీ విడుదలై వచ్చారు- ఇద్దరి మొహాల్లోనూ ఇదివరకటి కళా కాంతులు లేవు. పెదకాపు మీదా. పంతులుమీదా మంటగావున్నా. ఇద్దరూ ఏం చేయలేని స్థితిలో వున్నారు. కోపం దిగమ్రింగారు.

పెదకాపు. పంతులు విజయగర్వంతో- గ్రామంలో సిసలైన పెద్దమనుషులుగా చెలామణీ అవుతున్నారు.

ఆ రోజు కృష్ణాష్టమి, పెదకాపు భార్య, పంతులు భార్య తమ పిల్లలతో రెండు బండ్లలో పట్నానికి బయలుదేరారు. పట్టుచీరలు, నగానట్రాతో పెళపెళా తయారయారు ఆఇద్దరు ముత్తయిదువలూ. చీకటి పడకుండా ఇంటికి చేరమని ఆర్డరు వేశారు భర్తలు.

పట్నంలో "కృష్ణతులాభారం" ఆడుతున్న సినిమాహాలు కిటకిటలాడుతోంది. అసలే మధ్యాహ్నం ఆట. పంకాలు తక్కువగా వున్నాయి. ఉక్కగావుంది. పంతులు. పెదకాపుల కుటుంబాలు వొక వరుస సీట్లు ఆక్రమించారు. సినిమా పొడుగునా ఒకటే కబుర్లు చెప్పుకున్నారు. ముందు వరుసలో వున్న వారు ఒకటి రెండు సార్లు విసుక్కున్నా వీళ్ళు గ్రహించలేదు. విశ్రాంతి సమయంలో హాలు తలుపులు తీశారు. లైట్లు వెలిగాయి. యాదృచ్ఛికంగా. ముందువరసలో రంగస్వామి కూడా తన కుటుంబంతో వున్నాడు. "ఎవరబ్బా ఇంత సేపూ కబుర్లతో ప్రాణంతీసింధీ అని" వెనుకకు తిరిగి చూశాడు. పెదకాపు. పంతుళ్ళ భార్యల ముఖాలు, వాళ్ళ మెళ్ళో వస్తువులు నడుముకున్న వడ్డాణాలు కనిపించాయి.

ఎక్కడో చూసినట్లున్నాయి- చూడ్డం కాదు. తాను చేసినవే. సందేహంలేదు— ఈ నగలన్నీ తాను చేసినవే. "ఎప్పుడు చేశాను? ఎవరికి చేశానబ్బా" అని ఆలోచనలో పడ్డాడు రంగస్వామి. ఈ మోడలు నగలుకూడా, పట్నంలో తాను తప్ప మరెవ్వరూ చేయటంలేదు. రాజుగారి భార్య. ఆనందంగారి భార్య కూడా ఈ మధ్య ఈ మోడలు వడ్డాణాలే చేయించుకున్నారు. అయితే, వీళ్ళు వాళ్ళుకాదు. వాళ్ళపోలికలే వేరు.

హఠాత్తుగా రంగస్వామికి ఏదో స్ఫురించింది. ఆలోచించి మళ్ళీ వెనక్కు తిరిగి చూశాడు అవును. సందేహంలేదు - భార్యతో ఇప్పుడే వస్తానని చెప్పి - బయటకు వెళ్ళాడు.

సినిమా అయింతర్వాత - ఒక యస్. ఐ రంగస్వామితోపాటు వచ్చాడు పెదకాపు భార్యను - వారి ఊరు వివరాలు కనుక్కున్నాడు.

ఆ గ్రామ పొలిమేరల్లోనే పెదకాపు ఇల్లు వుండటంతో తమ బళ్ళకన్న ఆ గ్రామానికి ముందు చేరుకున్న పోలీసు జీపు పెదకాపు ఇంటిముందు కనిపించింది ఆడంగుల్లకు, పెదకాపు భార్యా, పంతులు భార్యా బళ్ళుదిగి ఇంటిముందు దృశ్యం చూసి విస్తుపోయారు. తమభర్తలు పోలీసు యస్. ఐ ముందూ, ఇతర పోలీసుల ముందూ ముద్దాయిల్లా నిలబడి వున్నారు. పెదకాపు. పంతుళ్ళ ప్రోద్బలంతో చౌదరి ఇంట్లోనూ, పూజారి ఇంట్లోనూ, చోరీ చేసి, రెండు కాసులపేర్లు. రెండు వడ్డాణాలను పెదకాపు. పంతుళ్ళ చేతుల్లో పెట్టి. వెయ్యి రూపాయలు పారితోషికం తీసుకున్న రామిగాడి చేతులకు పోలీసులు బేడీలు వేశారు.

పెదకాపు. పంతులు - పోలీసు జీపులో బందీలుగా వెడుతూంటే- చౌదరి పూజారి ఉక్రోషంగా విషపు నవ్వులు నవ్వుకున్నారు. ఆలయంలో మురళీ కృష్ణుడు మాత్రం తనకేమీ తెలియదన్నట్టు చిరుమందహాసం కురిపిస్తున్నాడు మామూలుగా.

ఊరగాయలకు అమూల్యమైన నూనెలు

అగమార్కు కాబడిన

A. S. బ్రాండ్ పప్పునూనె

మేష్న బ్రాండ్ నువ్వుల నూనె

ఊరగాయలను మెత్తబడనీయవు. బూజు పట్టనీయవు.
చాలాకాలము నిల్వయుంచును. అమితమగు రుచిని కలుగజేయును.

16, 4, 2 కేజీల డబ్బాలలో ప్యాకింగ్ చేయబడుచున్నవి.
ఇండియన్ గవర్నమెంటువారి అగమార్కు సీలును గమనించుకొనుడు.

డిపోలు : * దా॥ పుళక్కి స్ట్రీటు, తెనాలి ఫోన్ : 150
* 1-8-166 రాజా మొదలియార్ స్ట్రీటు
కలాసిగూడ, సికింద్రాబాద్ ఫోన్ : 76160

బళ్లారి, గుంతకల్, విజయవాడ, ఒంగోలు, మద్రాసు, నంద్యాల. బరంపురం, కలకత్తా, జెంషెడ్‌పూర్, నాగపూరులలో మా ఏజంట్లుగలరు.

Manufacturers, స్థాపితం 1910

అంబటి సుబ్బన్న అండ్ కో., సామర్లకోట

ఇండియాలోకెల్ల పెద్ద అగ్‌మార్కు జింజిలీ ఆయిలు ప్యాకర్సు